RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...





**ట్రైలర్‌తో అదరగొట్టిన... ఊరుపేరు భైరవకోన !**


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

KKR NEWS

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103



ప్రచురణ : హైదరాబాద్, ఆదివారం 21-1 -2024 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 122 | పేజీలు : 4 | వెల : 5-00




## కెటిఆర్ ఫ్యామిటీ పోటీచేసినా ఒక్క సీటు గెల్వరు

- కెసిఆర్ పులి కాదు..దాక్కున్న పిల్లి
-టిక్కెట్లు అమ్ముకున్న చరిత్ర బిఆర్ఎస్‌ది
-మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపణలు

వివరాలు 2లో

## నా జీవిత కథ రచయిత యండమూరే

- స్వయంగా ప్రకటించిన నటుడు చిరంజీవి

-యండమూరి నవలలతోనే హీరోగా రాణించా




## నకిలీ ఓట్ల నమోదులో చర్యలు తీసుకోవాలి

కారకులైన నేతలపై కేసులు నమోదు చేయాలి

ఓటుకు ఆధార్ అనుసంధానం చేయాల్సిందే

టిడిపి నేత వర్ల రామయ్య డిమాండ్

వివరాలు 2లో



## తెలంగాణను బొందపెట్టుడు మీవల్ల అయితదా?

**మోదీ-అదానీ డబుల్ ఇంజిన్.. రేవంత్ ట్రిపుల్ ఇంజిన్: కేటీఆర్**




- మోదీ-అదానీ డబుల్ ఇంజిన్.. రేవంత్ ట్రిపుల్ ఇంజిన్: కేటీఆర్
- కాంగ్రెస్ ఏక్‌నాథ్ షిండే.. రేవంత్
- లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసిపోతయ్
- బీఆర్ఎస్‌పై గతంలో ఎందరో ఎన్నో నీలిగింద్రు..
- ఆ అహంకారులందరూ మట్టి కరిచింద్రు ౧
- ముందు ఇచ్చిన హామీల సంగతి చూడండి
- ప్రజలెవరూ జనవరి కరెంటు బిల్లులు కట్టొద్దు..
- ఆ బిల్లులను సోనియాకు పంపండి.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

## వైఎస్ఆర్ ఆశయాల కోసమే కాంగ్రెస్‌లో చేరా

ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద షర్మిల నివాళి

రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని ప్రకటన



కడప,జనవరి20

రాజశేఖర్‌రెడ్డి ఆశయాల కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని వైఎస్ షర్మిల తెలిపారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో.. శనివారం సాయంత్రం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ సమాధి వద్ద ఆమె నివాళు లర్పించారు.

- మిగతా 2లో పేజిలో




**అనకు కాఫీని పరిచయం చేస్తే..**

## జగన్ గంజాయిని పరచియం చేశారు

- గిరిజనులకు ఉద్దేశించిన 16 పథకాల రద్దు
- గిరిజనలు విద్యకు మోకాలడ్డిన జగన్
- రవాణా వ్యవస్థను పట్టించుకోని సిఎం
- అరకు సభలో జగన్‌పై చంద్రబాబు విమర్శలు

## పౌరసరఫరాల శాఖను నిర్వీర్యం చేశారు

అప్పులు చేసి కుప్పగా మార్చారు

బడ్జెట్ సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి





హైదరాబాద్,జనవరి20

జర్నలిస్ట్ వార్త,

పదేళ్ల భారాస పాలనలో పౌర సరఫరాల శాఖను నిర్వీర్యం చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. అప్పులు, వడ్డీలతో ప్రజలపై భారం మోపారని ఆక్షేపించారు. వార్షిక బడ్జెట్ కసరత్తులో భాగంగా పౌర సరఫరాల శాఖ ప్రతిపాదనలపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. రైతుల నుంచి ప్రతి ధాన్యం గింజ కొనేలా పౌరసరఫరాల శాఖకు నిధులు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజాభిప్రాయాలకు అణుగుణంగానే అభివృద్ధి సాగుతుందని స్పష్టం చేశారు. కృష్ణా నదిపై

- మిగతా 2లో పేజిలో

## సకల సమస్యలకు ప్రజాస్వామ్యమే పరిష్కారం

**భారతీయ మూలాలున్న ఎంపీలతో రేవంత్ రెడ్డి భేటీ**

**పలు సమస్యలపై వారితో చర్చించిన సిఎం**



హైదరాబాద్,జనవరి20 జర్నలిస్ట్ వార్త, లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి భారతీయ మూలాలున్న బ్రిటిష్ పార్లమెంట్ మెంబర్లను కలుసుకున్నారు. చారిత్రాత్మకమైన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'భారత్, బ్రిటన్ మధ్య బలమైన బంధాలలో ఒకటైన ప్రజాస్వామ్యం. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడమే అత్యవసరం...'అన్నారు. వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ ను యునెస్కో 1016 సంవత్సరంలోనే ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. ఈ చారిత్రక భవనంలో జరిగిన సమావేశంలో లేబర్ ఎంపీ వీరేంద్ర శర్మతో పాటు మరో ఏడుగురు ఎంపీలు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, నేడు ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. హింస, ఉగ్రవాదం, ప్రజల హక్కుల హరణ, ప్రజాస్వామ్యంపై దాడి లాంటి సమస్యలను ప్రపంచం ఎదుర్కొంటోంది. కేవలం ప్రజాస్వామ్యం ద్వారా ప్రజలను శక్తిమంతులను



చేయటమే అసలైన పరిష్కారం అని అన్నారు.

- మిగతా 2లో పేజిలో

## అనకు కాఫీని పరిచయం చేస్తే..

# జగన్ గంజాయిని పరచియం చేశారు

విశాఖపట్నం,జనవరి20: ఎంతో ప్రత్యేకత కలిగిన అరకు కాఫీని ప్రపంచానికి తాను పరిచయం చేసానని, అయితే ప్రస్తుత సిఎం మాత్రం గంజాయిని పరిచయం చేశారని టిడిపి అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. దావోస్‌కు ఇప్పటికే అరకు కాఫీ రుచి చూపించామన్నారు. అల్లూరి జిల్లా అరకులో నిర్వహించిన 'రా.. కదలి రా' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తెదేపా అరకు కాఫీని ప్రమోట్ చేస్తే.. వైకాపా గంజాయిని ప్రోత్సహిందని విమర్శించారు. తనుకు బాగా ఇష్టమైన ప్రాంతం అరకు అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రకృతి రమణీయతకు, ప్రశాంతతకు నిలయం అరకు అని, ఇక్కడ పండించే పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. 'అరకు కాఫీ' అనే పేరును తానే పెట్టానని చంద్రబాబు అన్నారు. అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేశామన్నారు. టీడీపీ కాఫీని పరిచయం చేస్తే.. వైసీపీ గంజాయిని పరిచయం చేసిందని ఫైర్ అయ్యారు. గిరిజనుల పొట్టకొట్టే ప్రభుత్వం వైకాపా. నమ్మించి గొంతు కోసిన వ్యక్తి జగన్. గిరిజన ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని సంకల్పించా. నేను గతంలో ఇచ్చిన జీవో నెంబర్ 3ని ఎందుకు రద్దు చేశారో వైకాపా చెప్పాలన్నారు. జగన్ పని అయిపోయిందని, జనసేన, టిడిపిలు కలసి ఈ ప్రభుత్వాన్ని సాగనంపుతున్నాయని అన్నారు. తమ భవిష్యత్ కోసం గిరిజనలు టిడిపికి ఓటేసి గెలిపించాలన్నారు. సామాజిక న్యాయం చేస్తానని సీఎం గొప్పలు చెబుతున్నారు. జీవో నెంబర్ 3 రద్దు చేయడం సామాజిక న్యాయమా? మళ్లీ తెదేపా అధికారంలోకి రాగానే దానిని పునరుద్ధరిస్తాం. గిరిజనుల కోసం మేం 16 పథకాలు ప్రత్యేకంగా తీసుకొచ్చాం. వాటిని ఎందుకు రద్దు చేశారో జగన్ చెప్పాలన్నారు. గిరిజనుల పిల్లలు చదువుకోవడం ఆయనకు ఇష్టం లేదు. అందుకే ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం రద్దు చేశారు. ప్రపంచంలో ఎక్కడ చదివినా గిరిజనులకు స్కాలర్‌షిప్పులు ఇస్తే.. దాన్నీ తీసేశారు. నైపుణ్యం కోసం శిక్షణ కేంద్రాలు పెడితే వాటినీ ఊడగొట్టారు. గిరిపుత్రిక కల్యాణ పథకాన్నీ రద్దు చేశారు. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చిన ఘనత తెదేపాది. గిరిజనుల సహజ సంపదను దోచుకునే వ్యక్తి జగన్ అని చంద్రబాబు మండిపడ్డారు. గిరిజన ప్రాంతంలో ఎక్కడైనా రహదారి వేశారా? సకాలంలో వైద్యం అందకపోవడంతో చిట్టంపాడుకు చెందిన గర్భిణి చనిపోయారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకుపోవాలంటే అంబులెన్స్ పంపలేదు. స్కూటర్‌పై ఎక్కించుకొని ఇంటికి తీసుకుపోవాల్సిన పరిస్థితి. ఆయన నొక్కే బటన్ ఒకటి.. బొక్కే బటన్ ఒకటి. జగన్ దోచేది ఎక్కువ.. జనాలకు ఇచ్చేది తక్కువ. విద్యుత్ ఛార్జీలు ఐదు రెట్లు పెంచేశారని చంద్రబాబు విమర్శించారు. బటన్ నొక్కడం తప్ప గిరిజనులకు చేసిందేమీ లేదని విమర్శించారు. నమ్మించి మోసం చేసే వ్యక్తి జగన్ అని అన్నారు. అడ్డగోలుగా ధరలు పెంచి ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. గిరిజనుల కోసం తాము 16 పథకాలు ప్రత్యేకంగా పెట్టామని.. ఐదేళ్ల పాలనలో 16 గిరిజన పథకాలను రద్దు చేసిన వ్యక్తి జగన్ అని ఫైర్ అయ్యారు చంద్రబాబు. ఈ 16 పథకాలను ఎందుకు రద్దు చేశారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు చంద్రబాబు. గిరిజనుల పిల్లలు చదువుకోవడం జగన్‌కు ఏమాత్రం ఇష్టం లేదని, అందుకే గిరిజనులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తుంటే దాన్ని కూడా తీసేశారని ఆరోపించారు చంద్రబాబు. నైపుణ్యం కోసం ఏర్పాటు చేసిన శిక్షణాకేంద్రాలను సైతం జగన్ తీసేశారని విమర్శించారు

# నా జీవిత కథ రచయిత యండమూరే

(మొదటి పేజి తరువాయి)

విశాఖపట్టణం,జనవరి20 అగ్ర కథానాయకుడు చిరంజీవి తన జీవిత చరిత్ర పుస్తకం రాసే బాధ్యతను ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌కు అప్పగించారు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా వెల్లడించారు. లోక్ నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ రుషికొండ ఏ-1 గ్రాండ్ కన్వెన్షన్ వేదికగా ఎన్టీఆర్ 28వ పుణ్యతిథి, ఏయన్నార్ శత జయంతి కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా చిరంజీవి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా యండమూరి వీరేంద్రనాథ్‌ను ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తదితరులతో కలిసి సత్కరించి సాహిత్య పురస్కారం, రూ.2 లక్షల నగదు చెక్కును అందించారు.

అనంతరం చిరంజీవి మాట్లాడుతూ.. 'నేను స్టార్‌గా ఎదగడానికి యండమూరి రచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఆయన మేధా సంపత్తి నుంచి వచ్చిన పాత్రలే నా కెరీర్‌కు సోపానాలు అయ్యాయి. ఆయన సినిమాలతోనే నాకు మెగాస్టార్ బిరుదు వచ్చింది. 'అభిలాష' నవల గురించి నాకు మొదట మా అమ్మ చెప్పింది. అదే నవలను కేఎస్ రామారావుగారు నన్ను హీరోగా పెట్టి సినిమా తీశారు. కోదండరామిరెడ్డి దర్శకత్వం, ఇళయరాజా పాటలు మంచి పేరు తెచ్చాయి. కెరీర్‌లో నేను సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకోవడానికి ఉపయోగపడ్డాయి. 'ఛాలెంజ్' ఎంతో మంది యువతను ప్రభావితం చేసింది. నా సినిమా విజయాల్లో సింహభాగం యండమూరి వీరేంద్రనాథ్ రచనలదే. ఆయన నా బయోగ్రఫీ రాస్తాననడం నిజంగా సంతోషంగా ఉందన్నారు. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ నాకు చిరకాల మిత్రులు. అన్ని రంగాల్లోనూ ఆయన రాణించారు. నాకు గురు సమానులైన ఎన్టీఆర్, ఏయన్నార్‌లను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన చెప్పగానే మరో ఆలోచన లేకుండా వస్తానని అన్నాను. తెలుగు చిత్ర పరిశ్రమకు రెండు కళ్లుగా భావించే వారితో కలిసి పనిచేయడం నా అదృష్టం. ప్రేక్షకులు మెచ్చేలా ఇద్దరూ పోటీపడి సినిమాలు తీశారు. 'తిరుగులేని మనిషి' షూటింగ్ సందర్భంగా నేనే స్వయంగా స్టంట్ చేస్తుంటే, నాకు ఒక సూచన చేశారు 'ఆర్టిస్ట్‌లది విలువైన జీవితం, ప్రతి విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. ఏదైనా జరిగితే నిర్మాత నష్టపోతాడు' అని అన్నారు. అప్పుడు ఉడుకురక్తం కావడంతో అన్నీ రియల్‌గా చేయాలని ఆశపడుతూ ఉండేవాడిని. కానీ, ఆ తర్వాత ఏడాదే 'సంఘర్షణ'లో గాయపడి ఆర్నెల్ల పాటు ఏ సినిమా షూటింగ్‌లోనూ పాల్గొనలేకపోయాను. పెద్దలు ఏది చెప్పినా ఆలోచించి చెబుతారని అప్పుడు అర్థమైంది. 'సినిమా ఇండస్ట్రీలో సూపర్‌స్టార్ జీవితం శాశ్వతం కాద'ని ఎన్టీఆర్ చెప్పేవారు. విలాసవంతమైన వస్తువుల కాకుండా, ఇళు ,, స్థలాలు కొనుక్కోమని సలహా ఇచ్చారు. అవే ఇప్పుడు నన్నూ నా కుటుంబాన్ని కాపాడుతున్నాయి. ఇక ఏయన్నార్ చాలా ఫ్రెండ్లీగా ఉండేవారు. ఏదైనా సరదాగా మాట్లాడేవారు. తనలోని బలహీనతలు ఎలా బలాలుగా మార్చుకున్నారో చెప్పారు. అలా వాళ్లిద్దరి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా' అని చిరంజీవి అన్నారు. బెంగళూరు తెలుగు సమాఖ్య అధ్యక్షులు రాధాకృష్ణంరాజు దంపతులు, మానసిక వైద్య నిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి, అంతర్జాతీయ పర్యటన శాఖ నిపుణులు,

## సకల సమస్యలకు ప్రజాస్వామ్యమే పరిష్కారం



(మొదటి పేజి (తరువాయి)

ఇరు దేశాల మధ్య చారిత్రక సంబంధాలను ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. 'ఒకప్పుడు మీ దేశం మా దేశాన్ని పరిపాలించింది. మా కాంగ్రెస్ పార్టీనే మీకు వ్యతిరేకంగా పోరాడింది. అప్పుడు మహాత్మగాంధీ ఎంచుకున్న సత్యం, అహింస, న్యాయ పోరాటమే మీ దేశానికైనా మా దేశానికైనా ఇప్పటికీ మార్గదర్శకాలు...అన్నారు. ఇదే సందర్భంగా తన స్వీయ అనుభవాలను సీఎం పంచుకున్నారు. 'నాది గ్రామీణ ప్రాంతం.నేను సామాన్య రైతు బిడ్డను. కేవలం ప్రజాస్వామ్యం వల్లనే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. నేనున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య భావనను నరనరాన జీర్ణించుకున్న పార్టీ. నాకు ఈ అవకాశం వచ్చినట్లే.. దేశంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందే అవకాశం ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు.

## తెలంగాణను బొందపెట్టుడు మీవల్ల అయితదా?

హైదరాబాద్, జనవరి 20 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల తరువాత కాంగ్రెస్, బీజేపీ కలిసిపోతాయని, సీఎం రేవంత్ కాంగ్రెస్ ఏక్‌నాథ్ షిండేగా మారతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రక్తమంతా బీజేపీదేనని ఎద్దేవా చేశారు. తెలంగాణలో రేవంత్ చోటా మోదీగా మారారని విమర్శించారు. శనివారం తెలంగాణభవన్‌లో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను బొందపెడుతామన్న రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.'తెలంగాణ జెండాను ఎందుకు బొంద పెడుతవ్? తెలంగాణ తెచ్చినందుకా? తెలంగాణను అభివృద్ధి చేసినందుకా? మిమ్మల్ని, మీ దొంగ హామీలను ప్రశ్నిస్తున్నందుకా? బీఆర్ఎస్‌ను బొంద పెట్టే సంగతి తర్వాత చూసుకుందాం.

100 రోజుల్లో నెరవేరుస్తామన్న మీ హామీలను అమలు చేసే అంశంపై దృష్టి పెట్టండి. అహంకారంతో మాట్లాడిన రేవంత్‌రెడ్డి లాంటి నాయకులను బీఆర్ఎస్ తన ప్రస్థానంలో చాలా మందిని చూసింది. మఖలో పుట్టి పుబ్బలో పోయే పార్టీ అని మీలాంటోళ్లు చాలామంది నీలిగింద్రు. అయినా రెండున్నర దశాబ్దాలు పార్టీ నిలబడి, రేవంత్ లాంటివాళ్లను మట్టికరిపించింది' అని తెలిపారు. గతంలో అదానీ గురించి అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడు ఆయన వెంటపడుతున్నారని, దావోస్‌లో అదానీతో అలయ్ బలయ్ చేసుకున్నారని విమర్శించారు. అదానీతో రేవంత్‌రెడ్డి చేసుకొన్న ఒప్పందాల అసలు గుట్టు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ అదానీకి వ్యతిరేకంగా మాట్లాడితే, రేవంత్‌రెడ్డి అదానీ కోసం అర్రులు చాస్తున్నారని ధ్వజమెత్తారు.

# వైఎస్ ఆశయ సాధనకే కాంగ్రెస్‌లో చేరా

(మొదటి పేజి (తరువాయి)

అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తండ్రి ఆశీర్వాదం కోసమే ఇడుపులపాయ వచ్చా. రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్, ఆ పార్టీ సిద్ధాంతాలంటే ప్రాణంతో సమానం. వాటి కోసం ఎంతదూరమైనా వెళ్లేవారు. మన దేశంలో సెక్యులరిజం అనే పదానికి అర్థమే లేకుండా పోయింది. రాజ్యాంగానికి గౌరవం లేదు. కాంగ్రెస్ సిద్ధాంతాలు నిలబడాలి, దేశానికి మంచి జరగాలనే కాంగ్రెస్‌లో చేరా. రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేంత వరకు మా పోరాటం ఆగదని తెలిపారు. అందుకోసం తనవంతుగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఇడుపుల పాయ వైఎస్ ఘాట్ వద్ద కాంగ్రెస్ కండువా ఉంచి తన తండ్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించారు. వైఎస్సార్ ఆశయాల కోసమే కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు. ఆమెతో పాటు ఘాట్ వద్దకు వెళ్లి కేవీపీ రామచంద్రరావు, రఘువీరా రెడ్డి, శైలజానాథ్, తులసి రెడ్డి ఇతర ముఖ్య నేతలు వైఎస్సార్ కు నివాళులు అర్పించారు. మాజీ మంత్రి అహ్మదుల్ల ఘాట్ వద్ద షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్సార్ అభిమానులతో ఘాట్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ఆదివారం ఉదయం విజయవాడలో పిసిసి చీఫ్ గా భాద్యతలు తీసుకుంటున్నానని వైఎస్ షర్మిల అన్నారు. తండ్రి ఆశీర్వాదం కోసం వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించడానికి వచ్చానన్నారు. వైఎస్సార్ కి కాంగ్రెస్ పార్టీ, పార్టీ సిద్ధాంతాలు ప్రాణంతో సమానమని పేర్కొన్నారు. సిద్ధాంతాల కోసం వైఎస్సార్ ఎంత దూరం అయినా వెళ్ళే నేత అని తెలిపారు. నేడు దేశంలో సెక్యులరిజం అనే పదానికి, ఫ్యూలరిజం అనే పదాలకు అర్థం లేకుండా పోయిందన్నారు. రాజ్యాంగానికి గౌరవం లేకుండా పోయిందని ఆరోపించారు. భారతదేశానికి మళ్ళీ మంచి జరగాలి అంటే వైఎస్సార్ ఆశయాలు అన్ని సిద్ధించాలని ఆకాంక్షించాలి.

# కెటిఆర్ ఫ్యామిటీ పోటీచేసినా ఒక్క సీటు గెల్వరు

హైదరాబాద్,జనవరి20 వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్ ఫ్యామిలీ మొత్తం పోటీ చేసే దమ్ముందా అని బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు ప్ర శ్నించారు. బీఆర్ఎస్ కు చేతనైతే ఒక్క సీటు తెచ్చుకోవాలని ఓపెన్ చాలెంజ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ను కేటీఆర్ పులి అంటున్నారు. పులి జనాల్లో ఎందుకు ఉంటుంది. అడవిలో ఉంటుందనే విషయం కేటీఆర్ తెలుసుకోవాలని సెటైర్లు వేశారు. కేసీఆర్ పులికాదు, పిల్లి అంతకన్నా కాదు ఎలుక అని రఘునందన్ ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి వాత పెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు గెలిచే దమ్ములేకే బీఆర్ఎస్ టికెట్లను సొమ్ముచేసుకుంటున్నరు. మోదీ అంటేనే కేసీఆర్ దూరం.. రేవంత్ అడగ్గానే కేంద్రం ఐపీఎస్ లను ఇచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు తామే గెలుచుకుంటామన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సంతోష్ రావు ఎవరూ పోటీ చేసినా గెలవరన్నారు. బీఆర్ఎస్‌లో పార్టీ కోసం పనిచేసిన వారికి కాకుండా.. రూ.100 కోట్లు ఇచ్చిన వారికే టికెట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు రఘునందన్ రావు. అధికారం కోల్పోయినా కేటీఆర్ కు అహంకారం తగ్గలేదు. బీజేపీపై అబద్దాలు ప్రచారం చేస్తున్నరు. మెదక్ లో బీజేపీ ఉందో.. లేదో.. హరీశ్రావుకు పార్ల మెంట్ ఎన్నికల్లో ప్రజలు చూపిస్తరు. గతంలో కేసీఆర్, చంద్రబాబు కుమ్మక్కయ్యారు. నీటి ఒప్పందాలపై ఆనాడు కుట్ర చేయలేదా కృష్ణా నీటి ఒప్పందాలపై సంతకం చేసిందెవరు. బీజేపీని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నరు. మోటార్లకు మీటర్లు అంటూ దుష్ప్రచారం చేశారు. రాష్ట్రంలోని ఐదు పార్టీలూ కలిసి పోటీ చేయాలని రఘునందన్ సవాల్ విసిరారు.

లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని ఆ పార్టీ నేత రఘునందన్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సంతోష్ రావు ఎవరు పోటీ చేసినా గెలవరని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బిగ్ జీరోగా నిలవనుందని జోస్యం చెప్పారు. మాజీ మంత్రి హరీశ్ రావుపై రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ప్రధాని మోదీ తెలంగాణ వస్తే అప్పటి సీఎం కేసీఆర్ పదిసార్లు మొహం చాటేశారని రఘునందన్ రావు గుర్తుచేశారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొత్త సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కలిశారని గుర్తుచేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కేటీఆర్ పులి అంటున్నారు. పులి జనాల్లో ఎందుకు ఉంటుంది, అడవిలో ఉంటుందనే విషయం కేటీఆర్ తెలుసుకోవాలని సెటైర్లు వేశారు. కేసీఆర్ పులి కాదు, పిల్లి అంతకన్నా కాదు ఎలుక అని రఘునందన్ ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి వాత పెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందన్నారు. కృష్ణా జలాల నీటిలో 299 టీఎంసీలకు ఒప్పందం చేసుకుంది అప్పటి సీఎం కేసీఆర్ కాదా అని రఘునందన్ రావు ప్రశ్నించారు.

అన్యాయం జరిగితే అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లలేదు అని అడిగారు. ఎన్నికల సమయంలోనే హరీశ్ రావుకు మోటార్లకు మీటర్లు గుర్తొస్తాయని మండిపడ్డారు. 1998లో మెదక్ పార్లమెంట్ స్థానాన్ని బీజేపీ గెలిచిన విషయం హరీష్ గుర్తుంచుకోవాలని సూచించారు.

పార్టీ కోసం పనిచేసిన వారికి కాకుండా కోట్లు ఉన్న వారికే బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ టికెట్లను కేటాయిస్తుందని రఘునందన్ రావు తీవ్ర విమర్శలు చేశారు. శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు లోక్ సభ సీటు ఇవ్వగలరా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. వంద కోట్లకు లోక్ సభ సీట్లు అమ్ముకున్న చరిత్ర మీ పార్టీది అని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

# నకిలీ ఓట్ల నమోదులో చర్యలు తీసుకోవాలి

తిరుపతి,జనవరి20: ఏపీలో నకిలీ ఓట్ల అంశం క్రమంగా మరింత వేడెక్కుతోంది. 2021 తిరుపతి ఎంపీ ఎన్నికల్లో ఫేక్ ఓట్లు ఉన్నాయని తేలడంతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీశా సస్పెండ్‌ను సస్పెండ్ చేశారు. దీంతో ప్రస్తుతం దొంగ ఓట్ల అంశం గురించి రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా టీడీపీ నేత వర్ల రామయ్య దొంగ ఓట్లకు కారకులైన నేతలపై కూడా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతోపాటు 2023 మార్చిలో జరిగిన మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అక్రమాలపై కూడా ప్రస్తావించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారపార్టీ నాయకులు అధికారుల సహకారంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. గ్రాడ్యుయేట్లు కానీ వారిని సైతం గ్రాడ్యుయేట్లుగా ఓటు హక్కు కల్పించి బోగస్ ఓట్లు వేసుకున్నారని ఆరోపించారు. కానీ అక్రమాలకు పాల్పడిన అధికారపార్టీ నేతలపై గానీ, అధికారులపై గానీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకో లేదని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల అక్రమాలపై ప్రతీ పిర్యాదుతోపాటు ఆధారాలను సైతం ఎలక్షన్ కమిషన్‌కు పంపామని ఈ సందర్భంగా వెల్లడించారు.

ఫిర్యాదుపై చట్టప్రకారం ఇద్దరు తిరుపతి మునిసిపల్ కార్పొరేటర్లపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారని తెలిపారు. కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు వర్ల రామయ్య. దొంగ సర్టిఫికేట్లతో గ్రాడ్యుయేట్లుగా సర్టి÷ చేసి ఓటు హక్కు కల్పించిన ఈఆర్ఓ, ఏఈఆర్ఓలుపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. అసలు రాష్ట్రంలో ఎంతమంది గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు పొందారన్న సమాచారం అడిగినప్పటికీ నేటికి కూడా ఇవ్వలేదని చెప్పారు. అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై బోగస్ ఓట్లు నమోదు చేసి ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మరోసారి కోరినట్లు టీడీపీ నేత వర్ల రామయ్య తెలిపారు. అంతేకాదు తిరుపతి ఉప ఎన్నికల్లో గిరీషాతో పాటు అనేక మంది అధికారులు, అధికారపార్టీ నేతలు ఎన్నికల అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికలతో పాటు అన్ని ఎన్నికల్లో అధికార వైఎస్సార్ పార్టీ అక్రమాలకు సహకరించిన ప్రతీ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి దొంగ ఓటు ఎపిక్ కార్డుల ముద్రణకు కారణమైన పాలకులపైన కూడా చర్యలు తీసుకోవాలని టీడీపీ ఇంఛార్జ్ సుగుణమ్మ తెలిపారు. ఈ క్రమంలో వారిపై చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. చిన్న చిన్న ఉద్యోగులపై చర్యలు తీసుకుని ఎన్నికల కమిషన్ మిన్నకుంటే సరిపోదని అన్నారు. నకిలీ ఎపిక్ కార్డులకు కారకుడైన భూమన అభినయ రెడ్డిని ఎన్నికలకు అనర్హుడిని చేయాలని కోరారు.

## పౌరసరఫరాల శాఖను నిర్వీర్యం చేశారు

నిర్మించిన ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలన్న ప్రతిపాదనలేవీ తాము చేయలేదని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఏపీ సీఎం జగన్‌తో అంటకాగి, కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న చరిత్ర కేసీఆర్‌దేనని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల పేరుతో రాష్ట్ర ఖజానాను భారాస లూటీ చేసిందని విమర్శించారు. ధనిక రాష్ట్రాన్ని భారాస చేతిలో పెడితే అప్పులపాలు చేశారని, అందుకే ప్రజలు ఆ పార్టీకి వీఆర్ఎస్ ఇచ్చారన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు. గతంలో ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్, జగన్ మాట్లాడుకున్న విషయాలు ప్రజలకు ఎందుకు చెప్పలేదని ఉత్తమ్ ప్రశ్నించారు.

## టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల ప్రమాద బీమా పెంపు

తమ ఉద్యోగులకు టీఎస్ఆర్టీసీ ప్రమాద బీమా పెంచింది. రూ.40 లక్షలు ఉన్న ప్రమాద బీమాను రూ.1.12 కోట్లకు పెంచుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ప్రమాద బీమా పెంపుపై టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, యూబీఐ సీజీఎం అండ్ జోనల్ హెడ్ భాస్కర్ రావు శనివారం ఒప్పందం చేసుకున్నారు. ఫిబ్రవరి 1 వ తేది నుంచి ఈ ప్రమాద బీమా అమల్లోకి వస్తుంది.

ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఎలాంటి ప్రీమియం చెల్లింపు లేకుండా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను పెంచడం శుభపరిణామమని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బంది కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రమాద బీమాను పెంచాలని కోరగానే అంగీకరించిన యూబీఐ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద రోడ్డు ప్రమాదాల్లో మరణించిన 12 మంది సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.40 లక్షల చొప్పున అందజేశామని తెలిపారు. గతంలో శాలరీ శ్లాబులతో ప్రమాద బీమా ఇచ్చేవారని, ఈ కొత్త ఒప్పందంలో శాలరీ శ్లాబులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క సిబ్బందికి రూ.ఒక కోటి ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. రూపే కార్డు ఉంటే మరో రూ.12 లక్షల బీమా అందుతుందని వివరించారు.సిబ్బంది, ఉద్యోగుల శాలరీ అకౌంట్స్‌ను రెండేళ్ల క్రితం యూబీఐకి టీఎస్ఆర్టీసీ యాజమాన్యం మార్చిందని సజ్జనార్ తెలిపారు. ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉందని చెప్పారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యులకు సంస్థ ఈ స్కీమ్ అండగా నిలుస్తోందని, వారు ఆత్మ స్థైర్యం, ధైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఆసరాగా నిలుస్తుందన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

– పాల్గొన్న ప్రజా ప్రతినిధులు



హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రజా ప్రతినిధులతో శనివారం హనుమకొండలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా చర్చ మొదలైంది. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనలో చేపట్టిన ప్రాజెక్టులపై చర్చించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హామీలు, నెరవేర్చిన వాటి స్టేటస్ పై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. మొదటిగా ఇరిగేషన్ వ్యవహారాలపై ప్రధానంగా దృష్టి సారించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్రూం స్కీమ్ సంబంధించి భారీగా బిల్స్ పెండింగ్ ఉన్నాయన్నారు. మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎలా పూర్తి చేయాలో అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఏం కావాలో, వారు కోరుకుంటున్న అవసరాలేంటో వారి ద్వారా తెలుసుకోవడానికి ప్రజాపాలన కార్యచరణ ప్రవేశపెట్టి ప్రజలు అందించిన దరఖాస్తుల ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వాటి ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతీ వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకత గాంచిన సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల కోసం 75 కోట్ల నిధులు మంజూరు చేసామని అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి అమ్మవార్ల దర్శనం, మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారన్న విషయం తెలిసిందే అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆ జాతరకు

మరో 35 కోట్లు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. స్వంత లాభం కోసం గత ప్రభుత్వం చేపట్టిన పనుల కొనసాగింపుపై తప్పకుండా నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఈసారి రాబోయే బడ్జెట్లో వరంగల్ జిల్లాకి ఏం కావాలో ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలనలో 59 జీవో ద్వారా ఆక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకుని యధావిధిగా తిరిగి పేదలకు పంపిణీ చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఏంకావాలో వాటి సాధనకు పనిచేస్తామన్నారు. కాళోజీ కళా క్షేత్రం పదేళ్ళయినా గత ప్రభుత్వం పూర్తి చేయలేదు. సాధ్యమైనంత త్వరలో కాళోజీ క్షేత్రాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ ఉమ్మడి వరన్ జిల్లా ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శిని మార్చాలి

– గ్రామసభలో గ్రామస్తుల డిమాండ్




పర్వతగిరి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద శనివారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభ ఏర్పాటు చేశారు. సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు అద్యక్షత ఏర్పాటు చేసిన సభకు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శిని మార్చాలంటూ గ్రామస్థులు డిమాండ్ చేశారు. కార్యదర్శి గ్రామ పరిపాలన నిర్వహణ సక్రమంగా అమలు చేయడం లేదని సభలో వాదించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ గ్రామస్తులు తండా వాసులు కార్యదర్శి సుమలతపై ఆరోపణలు చేశారు. గ్రామ ప్రజలకు సరైన సేవలు అందించలేని కార్యదర్శి మాకొద్దని వాదనకు దిగారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శిని వేరే గ్రామానికి బదిలీ చేస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే సరైన కార్యదర్శిని తమ గ్రామానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్, వార్డ్ సభ్యులు పల్లకొండ రమేష్, పర్యా, ఏఎన్ఎం సుమలత, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, అంగన్వాడీ టీచర్లు సులోచన, రజిత, ఆశావర్కర్ మంజుల, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అక్రమంగా తవ్వకాలు చేస్తున్న జెసిబిలు సీజ్

– ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఎస్సై ప్రవీణ్ కుమార్



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామశివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఆకేరు వాగులో తవ్వకాలు చేస్తున్న 2 జెసిబిలను శనివారం వర్ధన్నపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అదుపులోకి తీసుకుని సీజ్ చేశారు. వారు ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం జెసిబిలపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా

చేస్తున్న తవ్వకాల కారణంగ ఆకేరు వాగు పరిసర ప్రాంతంలో గ్రౌండ్ లెవెల్ వాటర్ శాతం తగ్గిపోయి,వ్యవసాయానికి ఆటంకం ఏర్పడుతుందని రైతుల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయన్నారు. చట్ట వ్యతిరేకమైన అక్రమ తవ్వకాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇట్టి విషయం ఇద్దరు జెసిబి దారుల జేసిపిలను సీజ్ చేసీ, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.

# మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపెల్లి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ప్రతి మహిళ సాధికారత సాధించే అంశంలో ప్రతి ఒక్కరూ తమ వంతు మద్దతు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 24న నిర్వహించు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే. అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమ వంతు పూర్తి మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారు. అనంతరం మహిళా సాధికారత బాలికా దినోత్సవం బేటి బచావో, బేటి పడావో గోడ ప్రతులను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిఆర్డిఓ శ్రీధర్, డిపిఓ చంద్రమౌళి, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తహశీల్దార్లు ఇతర జిల్లా అధికారులు, డిహెచ్ఈడబ్ల్యూ కో- ఆర్డినేటర్ దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జే. సుచరిత, సిహెచ్ స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్ సంధ్యారాణి, అకౌంటెంట్ ఎం. సమత తదితరులు పాల్గొని సంతకాలు చేశారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



గోదావరిఖని, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఎస్సి వర్గీకరణ పై భారత ప్రధాని నరేంద్ర మోడీ కమిటీ వేయడాన్ని స్వాగతిస్తూ శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎస్సి వర్గీకరణపై ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కమిటీ వేయడం జరిగిందన్నారు. ఈనెల 23న ఈ కమిటి సమావేశం కానుందని మాదిగ సామాజిక వర్గాల, షెడ్యూల్ కులాల ప్రయోజనాలు కాపాడేందుకు భారత ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. వారి వాటాను సమానంగా పొందేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీలతో పాటు అదనంగా పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను మోడీ ప్రవేశపెట్టరని తెలిపారు. బీజేపీ నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి రేణుక, సుల్వా లక్ష్మీ, నర్సయ్య, జనగామ మండల అధ్యక్షులు మామిడి సంపత్, విట్టల్ నగర్ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొమిరే లక్ష్మణ్, నాయకులు పంగ రవి, ఇరుగురాల శివ కుమార్, గుండ్రతి మల్లయ్య, బంక రాజేష్, కదాసి శంకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పాలకుర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పాలకుర్తి మండలం దుబ్బతండా (శాతపురం) గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుగులోతు రాములు తల్లి గుగులోతు దూలమ్మ ఇటీవల మృతి చెందారు. శనివారం సమాచారం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు బాధిత కుటుంబాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలందించాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించే సేవలు నిర్దేశిత సమయంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకే అంశంపై పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ప్రజలకు రావద్దని అభిప్రాయపడ్డారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు, వాటి ప్రస్తుత స్థితిగతులపై సమగ్ర నివేదిక తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. ప్రతివారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించడం భాద్యతగా భావించాలన్నారు. భాదితులు సమర్పించిన దరఖాస్తుకు పరిష్కారం చూపలేని పక్షంలో, ఆ కారణాలను తెలియజేస్తూ వారికి లేఖ రాయాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ సూచించారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఒకే దరఖాస్తుపై పలుమార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా చూడాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు సకాలంలో పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మీ సేవల ద్వారా ప్రజలకు నిర్దేశిత సమయంలో సేవలందించే విధంగా చూడాలని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని, ఓటర్ నమోదు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే సంబంధిత అధికారులకు సమర్పించాలన్నారు. క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి, ఎప్పటి కప్పుడు ఓటరు నమోదు దరఖాస్తులను పరిష్కరించి, సదరు వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలు, తదితర ప్రతిపాదనలు, మార్పులు ఏమైనా ఉంటే తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, కలెక్టరేట్ కార్యాలయ సి.సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, డిటి ప్రవీణ్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అయోధ్యపై అపశకునాలకు తావులేదు

రామో విగ్రహవాన్ ధర్మః..అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు రామచంద్రుడు...రామయణం మొత్తం ధర్మపాలన, ధర్మబద్ధత గురించే చెబుతుంది. మనిషి నడవడిక మొదలు..ఎవరు ఎలా నడచుకోవాలో చెబుతుంది. రామయణం రాసిన వాల్మీకి మహర్షి నిజంగా గొప్పవాడు. రాముడు నడయాడిన అయోధ్య ఇప్పుడు పావన అయోధ్యగా మారుతోంది. ముష్కరుల దాడిలో భారీతీయ హైదంవాన్ని దెబ్బతీసినా.. శతాబ్దాలుగా చేస్తున్న పోరాటలకు చరమగీతం పడింది. జగదానంద కారకా..జయ జానకి ప్రాణ నాయక ..శుభ స్వాగతం..ప్రియా పరిపాలక మంగళకరం నీరాక..మా జీవనమే పావనమవుగాక..అంటూ భక్తకోటి ఆశ్రీరాముడ్ని తలచుకుని పాడుతోంది. భవ్యరామమందిరంలో మన రామయ్య కొలువయ్యేనాటికి ఎన్నో అద్భుతాలు సాత్కారించబోతున్నాయి. ఆ అద్భుత మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరి ఘనతా ఉంది. అది ఓ ఆలయానికి సంబంధించిన గట్టం కాదు. మన తరతరాల సంస్కృతికి, వారసత్వ సంపదకు చిహ్నం. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది. మనమంతా వెలుగుదివ్వెల్లా ముందుకు సాగాల్సిన సమయమిది. అయోధ్యలో భవ్యమందిర నిర్మాణం జరిగింది. 22న మనమంతా ఎదురు చూస్తున్న మహాక్రతువు ప్రారంభం కానుంది. మన ధర్మాన్ని మనం నిలబెట్టుకుని సగర్వంగా ఆచరించే శుభ ఘడియగా దీనిని భావించాలి. ఇక్కడ తర్కాలకు, విమర్శలకు తావు లేదు. అయోధ్య ముహూర్తం సరైనదా కాదా అన్న వివాదాలకు సమయం కాదిది. ఎవరు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారన్న రాజకీయాలకు వేదిక కాదు. భారీతీయులు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హైందవులంతా ఒక్కటై పిక్కటిల్లేలా రాముడికి వందనం చేయాల్సిన సమయమిది. ధర్మాన్ని కాపాడుతామని ప్రతిన చేయాల్సి సమయమిది. ఇక్కడ పండిత విమర్వలకు, రాజకీయ కుసంస్కా రాలకు ఆస్కారం లేదు. శతాబ్దాల కింద ముష్కరుల దాడిలో ధ్వంసమైన హైందవాన్ని పునరుద్దరించుకునే సమయం మాత్రమే. దీనికి మీనమేషాలు లెక్కించాల్సిన అవసరం లేదు. నిత్యం మనమంతా ఉదయం కోసం ఎదురు చూస్తాం. ఎదురు చూడాలి. ఈరోజుకంటే రేపు గొప్పది... ఎదురు చూడటంలో నమ్మకం ఉంది. ఆశ ఉంది. మనోబలం ఉంది. శ్రద్ధ ఉంది. ఇష్టం ఉంది. అపారమైన ప్రేమ ఉంది. బతకాలన్న కోరిక మెండుగా ఉంది. వసంతం కోసం కోయిల, కోయిల కోసం వసంతం ఎదురు చూస్తాయి. ఎంతో కష్టపడి తాను పోగుచేసిన తేనెను, మనిషి కోసం తేనెటీగ త్యాగం చేస్తుంది. ఆ సహజత్వంలో అపారమైన ప్రకృతి ప్రేమ ఉంది. కారణజన్ములను కన్న తల్లులు కూడా తొమ్మిది నెలలు తమ గర్భంలో మోసి వారి రాకకోసం ఎదురుచూస్తారు. ఈ 'రోజు' వెళ్లిపోతుంది. 'రేపు' చిరునవ్వులతో మనముందు సాక్షాత్కరిస్తుంది. కొత్త ఆశలు రెక్కలు తొడుక్కుని వస్తాయి. కొత్త చిగుళ్లతో చెట్లు ముస్తాబవుతాయి. కొత్త సూర్యుడు బంగారు పూలరథంమీద వస్తాడు. భవిష్యత్తులో జరగబోయే అద్భుతాల కోసం మనమంతా విధిగా ఎదురుచూడాలి. ఎందుకంటే రామాయణంలో గుహుడు ఎదురుచూశాడు. శబరి అలాగే ఎదురుచూసింది. కౌసల్య ఎదురు చూసింది. దశరథుడు ఎదురుచూశాడు. అయోధ్య ఎదురుచూసింది కూడా శ్రీరాముడి జననం కోసం. అలాగే ఇప్పుడంతా ప్రపంచమంతా అయోధ్య రాముడి ఆలయం కోసం ఎదురు చూస్తోంది. శతాబ్దాల స్వప్నం సాకారం అయ్యే ఘడియలు సమీపిస్తున్నాయి. ప్రపంచంలోని ప్రముఖులంతా హాజరుకాబోతున్న ఈ మహా సంబురం వేళ అయోధ్య సరికొత్తగా తనను తాను ఆవిష్కరించుకుంటోంది. విశ్వ ఆధ్యాత్మిక నగరిగా విరాజిల్లుతున్న అయోధ్యలో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక పరిమళాలతో విరాజిల్లబోతోంది. లక్షలమంది హాజరయ్యే భవ్య రామమందిర మహా సంరంభ వేడుకకు నభూతో నభవిష్యత్ అన్నరీతిలో ఏర్పాట్లు జరిగాయి. ఈ మహాత్కార్యంలో తామూ భాగస్వాములయ్యేందుకు భక్తజనం ?ఉవ్విళ్లూరుతోంది. 2న రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపన..భవ్య కార్యక్రమానికి దివ్య ముహూర్తం నిర్ణయమైంది. ఆ రోజు మధ్యాహ్నం సరిగ్గా 12 గంటల 29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల శుభ ముహూర్తాన విగ్రహ ప్రతిష్టాపన జరగనుంది. అంటే శతాబ్దాల యావత్ హిందువుల కల 84 సెకన్లలో పరిపూర్ణమవుతుంది. మేషలగ్నంలో అభిజిత్ ముహూర్తంలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. ఆ పవిత్ర సమయంలో గురు ఉచ్చస్థితి ఉండవల్ల రాజయోగం కలుగుతుంది. సాధారంగా 5 గ్రహాలు అనుకూలంగా ఉంటే అది అత్యంత శుభముహూర్తంగా పరిగణిస్తారు. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట సమయంలో ఆరు గ్రహాలు అనుకూలంగా ఉండడం మరో విశేషం. భూకంపాలు..సునామీ..ఎలాంటి ప్రళయాలు వచ్చినా సరే..అయోధ్య రీవీ ఇసుమంత కూడా చెక్కు చెదరకుండా అయోధ్య భవ్య రామమందిరం నిర్మాణం సాగింది. ఈ ఆర్కిటెక్చర్‌ను చూసి ప్రపంచం అబ్బురపడుతోంది. ఇక కొందరిలో మరో శంక కలుగుతోంది. దీనిపైనా రాజకీయాలు నడుస్తున్నాయి. విగ్రహ ప్రతిష్టాపన జరుగకుండానే...పూజలు చేయకుండానే అక్షతలు ఎలా వచ్చాయి అని చాలా మందికి సందేహం కలిగింది. చాలామంది ఇదే వారి సందేహమని అన్నారు. మనకు పంపిణీ చేస్తున్న అక్షింతలు విగ్రహ పూజకి సంబంధించినవి కావు. వాటిని అక్కడి పురోహితులు విజయ 'అక్షతలు'అని వర్ణించారు. 500 సంవత్సరాల పోరాటం తరువాత రాముని ఆలయ నిర్మాణానికి మనకు అవకాశం దక్కింది కనుక, ఆలయ నిర్మాణాన్ని విజయంగా భావించి, నిర్మాణం జరిగిన తరువాత, బాల రాముని సన్నిధిని కలిగిన ఆలయ ప్రాంగణంలో, విజయ అక్షతలను బియ్యమూ,పసుపూ ఆవునెయ్యిలతో వేద మంత్రోచ్చారణ చేస్తూ కలిపి ఇంటింటికీ పంపించాలని సంకల్పించారు. రాముడు వనవాసం తరువాత అయోధ్యకి తిరిగి వస్తుండగా అందరూ అక్షతలూ పూలూ చేతులలో పట్టుకుని ఆయన రాగానే వాటిని చల్లి.. ఆహ్వానం పలికారట. అలాగే మరల అయోధ్య లో రాముని ప్రతిష్ఠ జరిగినప్పుడు ఆ ఆలయంలో ముందుగా తయారైన ఈ 'విజయ అక్షతలు' మనం ఇంట్లో పూజకు వాడి శిరస్సున ధరించా లని ఉద్దేశ్యం. అక్షయమైనవి అక్షింతలు.విగ్రహ ప్రతిష్ఠ రోజున అయోధ్య దగ్గరలో ఉండి అక్షతలు వేయలేకపోయినా ఇంట్లోనే ఉండి ఆలయ ప్రాంగణంలో తయారైన విజయ అక్షతలతో పూజ చేసుకుని వాటిని శిరస్సున ధరించవచ్చు. ఇకపోతే అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సంప్రోక్షణ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

# అయోధ్యకు పలు దేవాలయాల నుంచి సహకారం

**మధుర, వారణాసి, ఉజ్జయినిల నుంచి ప్రసాదాలు – ఇప్పటికే తిరుమల లడ్డూ ప్రసాదం చేరిక**




ప్రాణప్రతిష్ఠకు సర్వం సిద్ధమైంది. రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నేపథ్యంలో తిరుమల, ఉజ్జయిని, వారణాసి ఆలయాలు కీలక నిర్ణయం తీసుకున్నారు. భక్తుల కోసం స్పెషల్ లడ్డులను సరఫరా చేస్తున్నాయి. ప్రస్తుతం అయోధ్య నగర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసిన ఒకటే మాటా.. ఒకటే బాటా. అందరి చూపు అయోధ్యలో కొలువుతీరబోతున్న ఆ రామయ్య మీదే ఉంది. ఈనెల 22న అయోధ్య రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రారంభోత్సవానికి ఇప్పటికే అయోధ్య రామ మందిరం ముస్తాబైంది. సోమవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అర్చకులు, వేదపండితులు వైభవంగా నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలు అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం కోసం వెయ్యి కళ్లతో ఎదుచూస్తున్నారు. రామ్ లల్లా విగ్రహా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. అయోధ్యకు లక్ష తిరుమల శ్రీవారి లడ్డులను పంపిస్తుంది. 25 గ్రాములతో కూడిన లక్ష లడ్డులను ప్యాక్ చేసింది. వీటిని ప్రత్యేక విమానంలో అయోధ్యకు పంపనుంది. తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-1లో శ్రీవారి సేవకులు..ఒక్కో కవర్‌లో రెండు చిన్న లడ్డూలను ప్యాకింగ్ చేశారు. ఈ విధంగా మొత్తం 350 బాక్సులను సిద్ధం చేశారు. 350 మంది శ్రీవారి సేవకులు భక్తి శ్రద్దలతో ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మొత్తంగా దాదాపు 3 వేల కేజీల బరువు ఉన్న శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని రేణిగుంట విమానాశ్రయం నుంచి అయోధ్యకు తరలించేందుకు పాలక మండలి సభ్యుడు ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. అయోధ్య రామ మందిర ప్రారంభం నేపథ్యంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా వివిధ రకాల బహుమతులు రామయ్య చెంతకు చేరుతున్నాయి. తాజాగా మధ్యప్రదేశ్ నుంచి 5 లక్షల లడ్డూలు వెళ్లాయి. సుమారు 5 ట్రక్కుల లడ్డుల వెహికల్స్‌ను రాష్ట్ర సీఎం మోహన్ యాదవ్ జెండా ఊపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రముఖ పుణ్యక్షేత్రం ఉజ్జయిని మహాకాలేశ్వర్‌లో 5 రోజులు శ్రమించి ఈ లడ్డూలను తయారు చేశారు. మరోవైపు మధురలోని శ్రీ కృష్ణ జన్మస్థాన్ సేవా సంస్థాన్ కూడా 200 కిలోల లడ్డూలను నైవేద్యంగా పంపుతుంది. ఇదిలా ఉంటే .. వారణాసి లార్డ్ విశ్వనాథ్ అండ్ మహాకాల్ కోర్టుల నుండి లడ్డూల పంపిణీకి పూనుకుంది. కాశీ విశ్వనాథ ఆలయం 3 లక్షల లడ్డూలను ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉంది. కాశీ విశ్వనాథ ఆలయం ద్వారా మొత్తం 3 లక్షల లడ్డూలను పంపిణీ చేయడానికి సిద్ధం చేశారు. అయోధ్యలో రామ్ లల్లా పవిత్రోత్సవం.. విశ్వనాథ భగవానుడి భోగ్ ఆరతితో పాటు మధ్యాహ్నం 12:30 గంటలకు షెడ్యూల్ చేయబడింది. ఆరతి, లడ్డూల పంపిణీ ప్రారంభమై రాత్రంతా కొనసాగుతుందని.. కాశీ దేవాలయాల ద్వారా కూడా మహకాల్ లడ్డూలను పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. దాదాపు 100 దేవాలయాలు ఒక్కొక్కటి 1,100 లడ్డూలను పంపిణీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది.

## అయోధ్య ప్రాణప్రతిష్టకు సెలవు

22న సెలవు కోసం బిజెపి డిమాండ్

విజయవాడ/హైదరాబాద్,జనవరి20 అయోధ్య ప్రతిష్టాప స రోజుసెలవు కోసం బీజేపీ యుద్ధం ప్రకటించింది. బాల రాముడి విగ్రహ ప్రతిష్ట నాడు మీరెందుకు సెలవు ఇవ్వరూ అంటూ ఏపీ, తెలంగాణ సర్కార్‌లను కాషాయ పార్టీ నిలదీస్తోంది. దేశంలో చాలా రాష్ట్రాలు 22న సెలవు ఇచ్చాయి. ఆ హోలీ డే గురించి మీకు పట్టదా, రాముడంటే లెక్కలేదా అంటోంది కమలం పార్టీ. 22వ తేదీని సెలవు దినంగా ప్రకటించకపోతే సమరమే అంటోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ సెలవుకోసం పోరాటం చేస్తోంది. ఈ నెల 22న అయోధ్యలోని దివ్య భవ్య నవ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్టతో కొలువుదీరనున్నాడు బాల రామయ్య. దీంతో 22వ తేదీని సెలవు దినంగా ప్రకటించాలని తెలుగు రాష్ట్రాల్లోని వైసీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలను బీజేపీ డిమాండ్ చేస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో సెలవు దినం ఇప్పటికే ప్రకటించారు. ఈ నెల 22న అయోధ్య లోని రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట కోసం దేశమంతా ఎదురు చూస్తోంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆ రోజును సెలవు దినంగా ప్రకటించారు. అయితే ఆ హోలీ డే నాడు తెలుగు రాష్ట్రాలు హోలీ డే ప్రకటించవా అంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో 22వ తేదిని సెలవు దినంగా ప్రకటించాలని ఆయా ప్రభుత్వాలను బిజెపి కోరుతోంది. భారతీయుల శతాబ్దాల కల, దశాబ్దాల పోరాటం.. రామమందిర నిర్మాణం రూపంలో సాకారమవుతోందని, బాల రాముడి విగ్రహ ప్రతిష్ట జరుగుతోందని ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి అన్నారు. అయితే ఏపీ ప్రభుత్వం ఈ నెల 21 వరకే సెలవులు ఇచ్చిందంటూ ఆమె విమర్శించారు. 22న బాలరాముని ప్రతిష్టా కార్యక్రమం కోసం దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, అయితే ఆనాడు సెలవు ఇవ్వకపోవడం వెనుక ఏపీ ప్రభుత్వ దురుద్దేశం ఉందని పురంధేశ్వరి ఆరోపించారు. ఃూమయ్య విగ్రహ ప్రతిష్ట నాడు.. ఏపీ సర్కార్ సెలవు దినం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఇక తెలంగాణలో కూడా బీజేపీ శాఖ సెలవు కోరుతోంది. అయోధ్య రాముడు అందరివాడని, రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలు పాలు పంచ

## మాజీ సిఎం కెసిఆర్‌కు అయోధ్య ఆహ్వానం



హైదరాబాద్,జనవరి20 ఈనెల 22వ తేదీన అయోధ్యలో జరిగే రామమందిరం ప్రారంభోత్సవా నికి రావాల్సిందిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ తరఫున ఆహ్వానం పంపించారు. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయపార్టీలకు, ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు సహా ప్రముఖులందరిని ట్రస్ట్ ఆలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే. దీంట్లో భాగంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు కూడా ఆహ్వానపత్రం పంపించారు. అయితే, ఆయనకు ఇటీవలే తుంటి ఎముక ఆపరేషన్ జరిగినందున కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం లేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఁకునేందుకు ఈనెల 22న అధికారికంగా సెలవు ప్రకటించాలని తెలంగాణ సర్కార్‌కు బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. బీజేపీ విజ్ఞప్తులను ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఎంతవరకు పరిగణనలోకి తీసుకుంటాయో చూడాలి.

## రానున్న బడ్జెట్‌లో అయోధ్యకు పెద్దపీట

ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం?

న్యూఢిల్లీ,జనవరి20: అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం కోసం యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. జనవరి 22న ఆలయంలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపనకు సన్నాహాలు తుది దశలో ఉన్నాయి. దాదాపు వారం రోజుల తర్వాత మోడీ ప్రభుత్వ హయాంలో చివరి బడ్జెట్ సమర్పించనుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అయితే రామమందిరం ప్రభావం దానిపై కనిపిస్తుందా అన్న అనుమానాలు వస్తున్నాయి. నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్‌లో అయోధ్యకు ప్రత్యేకత ఇచ్చే అవకాశం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దాదాపు 3.5 లక్షల జనాభా ఉన్న అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం తర్వాత పర్యాటకుల సంఖ్య 10 లక్షలకు చేరుకుంటుందని అంచనా. అటువంటి పరిస్థితిలో అయోధ్య భారీ పట్టణీకరణకు గురవుతుంది. ప్రస్తుతం అయోధ్యలో రామమందిర నిర్మాణమే కాకుండా 250కి పైగా ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. అటువంటి పరిస్థితిలో నిర్మలా సీతారామన్ బ్జడెట్‌లో అయోధ్యకు కొన్ని విభిన్న బహుమతులు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రభుత్వాలు సాధారణంగా మధ్యంతర బ్జడెట్లలో కొత్త, పెద్ద ప్రకటనలు చేయనప్పటికీ, గత కొన్ని మధ్యంతర బ్జడెట్లలో ఈ సంప్రదాయానికి బ్రేక్ పడింది. ఇలాంటి పరిస్థితుల్లో బ్జడెట్‌లో నిర్మలా సీతారామన్ అయోధ్యకు పెద్దపీట వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైల్వే బ్జడెట్ ఇప్పుడు ప్రధాన బ్జడెట్‌లో భాగం. అందుకే నిర్మలా సీతారామన్ అయోధ్యకు కొత్త రైలును కూడా ప్రకటించాలని భావిస్తున్నారు. అంతేకాకుండా, దేశంలోని తీర్థయాత్ర రంగాల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఇప్పటికే ఒక ప్రణాళికను ప్రారంభించింది. గతంలో అయోధ్యలో 'మర్యాద పురుషోత్తమ శ్రీ రామ అంతర్జాతీయ విమానాశ్రయం' నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, ఇప్పుడు పనులు శరవేగంగా పూర్తి చేసి రికార్డు సృష్టించారు. అయోధ్య విమానాశ్రయం నుంచి ఇండిగో, ఎయిర్ ఇండియా సర్వీసులు ప్రారంభమయ్యాయి. మిగిలిన కంపెనీలు త్వరలో అయోధ్యకు సర్వీసులు ప్రారంభించనున్నాయి. అయోధ్య రైల్వే స్టేషన్‌ను ప్రభుత్వం తిరిగి అభివృద్ధి చేసింది. అక్కడి నుంచి వందే భారత్, అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించారు. 2031 నాటికి అయోధ్యలో రూ.85,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు, అయోధ్య క్లీనింగ్, రోడ్ల విస్తరణ, థీమ్ పార్కులు, ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## అయోధ్య క్రతువుకు ప్రముఖులకు ఆహ్వానం



బెంగళూరు,జనవరి20: అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జనవరి 22న జరగనున్న ఈ మహాక్రతువు కోసం కోట్లాది మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగే ఈ మహా క్రతువును కళ్లారా వీక్షించేందుకు దేశ, విదేశాల నుంచి మహా సాధువులు, పండితులు తరలిరానున్నారు. అలాగే పలువురు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు కూడా ఈ వేడుకలో భాగం కానున్నారు. సినిమా పరిశ్రమకు చెందిన సెలబ్రిటీలు కూడా ఇందులో ఉన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులకు అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ ఆహ్వానాలు అందాయి . తాజాగా ప్రముఖ కన్నడ సినీ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టికి కూడా అయోధ్య నుంచి పిలుపు అందింది. ఈ మేరకు తనకు కూడా రామ మందిర ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందిందంటూ మురిసిపోయాడీ పాన్ ఇండియా స్టార్. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని షేర్ చేసుకున్నాడు రిషబ్ శెట్టి.

## వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఆల్ ఫోర్స్ పాఠశాల విద్యార్థుల ర్యాలీ ప్రదర్శన




వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: అయోధ్య రామమందిరం ప్రారంభం సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఆల్ ఫోర్స్ పాఠశాల విద్యార్థులు శనివారం అవగాహన ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు రామాయణంలోని వివిధ పాత్రల వేషాదరణతో కనువింపు కలిగించారు. పట్టణ కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆల్ ఫోర్స్ పాఠశాల చైర్మెన్ నరేందర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. భారతదేశ సాంప్రదాయాలతో పాటు రామాయణం యొక్క విశిష్టతను ఇతర దేశాల వారు సైతం గౌరవిస్తూ, ఆరాధిస్తున్నారు. ఏళ్ల తరబడి భారతీయులంతా ఎదురు చూస్తున్న రామమందిర నిర్మాణం పూర్తి చేసుకుని, ప్రారబించుకుంటున్న సందర్భంగా రామాయణం యొక్క విశిష్టతను చాటిచెప్పేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని చైర్మెన్ ఆదేశించినట్లు తెలిపారు. ఈ ర్యాలీ ప్రదర్శనలో దాదాపు 5 వందల మంది విద్యార్థులు, ఉపాద్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు నైపుణ్య శిక్షణతో ఆర్థిక అభివృద్ధిని సాధించాలి




వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో కృషి విజ్ఞాన్ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని మహిళలకు నైపుణ్య శిక్షణలో భాగంగా కుట్టు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో భాగంగా హ్యాండ్ బ్యాగులు, సెల్ఫోన్ పౌచులు, చేతి తొడుగులు లాంటివి తయారు చేయడంలో శిక్షణ ఇవ్వనున్నట్లు కృషి విజ్ఞాన్ కేంద్ర, గృహ విజ్ఞాన శాస్త్ర పరిశోధకురాలు డాక్టర్ అరుణ జ్యోతి తెలిపారు. గ్రామంలో వారం రోజులు నిర్వహించాల్సిన శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్య శిక్షణలో పట్టు సాధించి, ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్లాస్టిక్ బ్యాగుల నివారణతో క్లాత్ బ్యాగులు ఎంతగానో వాడుకలోకి వచ్చాయో వివరించారు. క్లాత్ తో వాడే వస్తువులకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందని తెలిపారు. అందువల్ల ఇలాంటి వాటిని తయారు చేయడంలో నైపుణ్యత గల మహిళలకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యం దేవేంద్ర, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఆదర్శ సామాజిక ప్రగతి యువజన సంఘం సభ్యులు దిలీప్, సందీప్, సిద్ధు, అనిల్, మహిళా సంఘాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ పరామర్శ



ఐనవోలు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన గుంటి ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం పంతిని గ్రామ మాజీ సర్పంచ్ బరిగెల సదానందం బాధిత కుటుంబాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట నాయకులు ప్రతాప్ రావు, పొన్న బీరయ్య, పొన్న వీరాస్వామి, ఉప్పరి కొమ్మాలు, ఉడుతల సూరయ్య, ఉప్పరి సమ్మయ్య, ఉప్పరి నర్సయ్య, తాళ్ల చంద్రమౌళి, శానా బీరయ్య, ముంజ ఎల్లయ్య, ముంజ ఉప్పలయ్య, ముంజ కుమారస్వామి, కోలిపాక రాజు, ఉప్పరి రాజు, ఇజ్జగిరి రాజు, బిర్రు సతీష్, గద్దల రాములు, దాట్ల మహేష్, జన్ను సురేష్ తదితరులు ఉన్నారు.

# అందాల ఆరబోతలో కృతిసనన్



హిందీ పరిశ్రమలో ఇప్పుడు అగ్ర నటీమణుల్లో వున్న కృతి సనన్ అందాల ఆరబోతలో ముందున్నది. తన అందచందాలతో కుర్రాకరును పిచ్చెక్కిస్తోంది. మొదటి సినిమా తెలుగు సూపర్ స్టార్ మహేష్ బాబు పక్కన '1: నేనొక్కడినే' సినిమాలో కథానాయికగా నటించింది. కృతి సనన్ ఆ తరువాత మరొక్క తెలుగు సినిమా మాత్రమే చేసింది. తరువాత హిందీ పరిశ్రమకి వెళ్ళిపోయింది.గత సంవత్సరం కృతి సనన్ హిందీ సినిమాలు మూడు విడుదలయ్యాయి. అందులో అల్లు అర్జున్, త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన 'అల వైకుంఠపురంలో' సినిమాని హిందీలో 'షెహ జాద' అనే పేరు మీద రీమేక్ చేశారు. ఇందులో కార్తీక్ ఆర్యన్ కథానాయకుడు.

ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర నడవలేదు. తరువాత తెలుగు నటుడు ప్రభాస్ తో పాన్ ఇండియన్ సినిమాగా 'ఆదిపురుష్' లో సీతామాతగా కృతి సనన్ చేసింది. కానీ ఈ సినిమాకి వచ్చినన్ని విమర్శలు ఇంకే సినిమాకీ రాలేదేమో అనిపిస్తుంది. తరువాత 'గణపత్' అని ఇంకో సినిమా విడుదలైంది. టైగర్ ష్రాఫ్ ఈ సినిమాలో రెండు పాత్రల్లో కనపడితే, కృతి సనన్ కథానాయికగా నటించింది. ఇందులో లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ ఒక ప్రత్యేక పాత్రలో కనిపిస్తారు. అయినా ఈ సినిమా కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర చతికల బడింది. కానీ సంతోషకరమైన వార్త ఏంటంటే, గత సంవత్సరం జాతీయ అవార్డు అందుకున్న వాళ్లలో కృతి సనన్ కూడా వుంది. 'మిమి' సినిమాలో ఆమె చేసిన పాత్రకి గాను ఉత్తమ నటిగా కృతి సనన్ ఈ జాతీయ అవార్డు అందుకుంది. ఈ సంవత్సరం కృతి సనన్ సినిమా 'తెరి బాతొన్ మె ఐసా ఉజా జియా' వచ్చేనెల అంటే ఫిబ్రవరి 9న విడుదలవుతోంది. షాహిద్ కపూర్ కథానాయకుడు, ఇందులో కృతి సనన్ ఒక రోబోట్ గా కనిపించనుంది. ఈ సినిమా ట్రైలర్, పాటలు చూస్తే ఆమె రోబోట్ గా చేసింది అని అర్థం అవుతోంది. ఈ సినిమా ప్రచారాలు మొదలుపెట్టేసింది కృతి సనన్.ఈ సినిమా అయినా విజయం సాధిస్తుందని, కృతి సనన్ ఈ సంవత్సరం విజయంతో మొదలు పెడుతుందని ఆమె అభిమానులు ఎదురు చూస్తున్నారు.

## పెళ్లి చేసుకోబోతున్న సొనారికా


సొనారిక భడోరియా 'మహాదేవ్' అనే పౌరాణిక సీరియల్ లో శివుడు



భార్య పార్వతి పాత్రలో కనిపించి టీవీ ప్రేక్షకులకు ఎంతో సుపరిచితం అయింది. ప్రతి ఇంట్లోనూ ఆమె పేరు తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదు, ఎందుకంటే ఆ పౌరాణిక సీరియల్ అంతగా విజయం సాధించింది. ఆ తరువాత సొనారిక తెలుగు సినిమా ప్రేక్షకులకి కూడా పరిచయం అయింది. మంచు విష్ణు, రాజ్ తరుణ్ నటించిన 'ఈడో రకం ఆడో రకం' సినిమాలో సొనారిక ఒక కథానాయకురాలిగా నటించింది. అంతకు ముందు నాగ శౌర్య కథానాయకుడిగా నటించిన 'జాదూగాడు' సినిమాతో కథానాయకురాలిగా తెలుగు తెరకి పరిచయం అయింది. బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా నటించిన 'స్పీడున్నోడు' సినిమాలో కూడా కథానాయకు రాలిగా నటించింది. కానీ ఆ తరువాత ఎందుకో ఆమెకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు, మళ్ళీ ముంబై వెళ్ళిపోయింది. 2022లో సొనారిక తన ప్రియుడు, వ్యాపారవేత్త అయిన వికాస్ తో నిశ్చితార్థం చేసుకుంది. కానీ వివాహం ఎప్పుడు చేసుకుంటుంది అనే విషయం మాత్రం అప్పుడు చెప్పలేదు. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, ఆమె తన వివాహం ఫిబ్రవరి 18న చేసుకోబోతున్నట్టుగా తెలుస్తోంది. అప్పుడెప్పుడో నిశ్చితార్థం చేసుకున్న




# దేవరతో పోటీ పడనున్న అక్షయ్ సినిమా




బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ , టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బడే మియాన్ చోటే మియాన్' .ఈ సినిమాకు అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తుండగా.. మానుషి చిల్లర్, సోనాక్షి సిన్హా కథనాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్ ఆకట్టుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్‌తో పాటు రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాను రంజాన్ కానుకగా ఏప్రిల్ 10న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీనితో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.

ఈ పోస్టర్‌లో అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ గన్స్ పట్టుకోని ఫూల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తున్నారు. ఇక ఈ సినిమా టీజర్‌ను రిపబ్లిక్ కానుకగా జనవరి 24న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అయితే మరోవైపు రంజాన్ కానుకగా టాలీవుడ్ నుంచి మరో పాన్ ఇండియా సినిమా రిలీజ్ కాబోతుంది. టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ నటిస్తున్న దేవర చిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.




# విదేశాల్లో హనుమాన్ భారీ కలెక్షన్లు

తెలుగు సినిమాకి విదేశీ మార్కెట్ ఇప్పుడు చాలా కీలకం అయింది. ముఖ్యంగా అమెరికాలో వున్న తెలుగు ప్రేక్షకులు తెలుగు సినిమాలని విపరీతంగా ప్రోత్సహిస్తారు. అందులోకి ఆ సినిమా బాగుంటే, ఇక ఆ సినిమాకి కాసుల వర్షమే కురుస్తుంది అక్కడ. సంక్రాంతి పండగకి తెలుగు సినిమాలు నాలుగు విడుదలయితే, అందులో చిన్న సినిమా అయిన 'హనుమాన్' సంచలనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించిన ఈ సినిమా లో తేజ సజ్జ కథానాయకుడు, నిరంజన్ రెడ్డి నిర్మాత.

ఈ సినిమా ఇప్పుడు ఇంకో చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు విడుదలైన తెలుగు సినిమాలలో ఈ చిన్న సినిమా అయిన 'హనుమాన్' ఎక్కువ కలెక్షన్స్ చేసిన మొదటి ఐదు సినిమాల్లో ఒకటిగా చేరింది. ఇది మొత్తం చలన చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు విడుదలైన సినిమాలన్నిట్లో ఐదో సినిమాగా నిలిచింది అంటే, ఈ 'హనుమాన్' ఒక చరిత్ర సృష్టిస్తోంది అనే చెప్పాలి. మొదటి నాలుగు సినిమాలు పెద్ద నటులు, పెద్ద దర్శకులు, పెద్ద బ్జడెట్ సినిమాలు కావటం, వారితో పోలిస్తే పోలిస్తే 'హనుమాన్'

లాంటి చిన్న సినిమా వాటి పక్కన ఉండటం నిజంగా ఒక అద్భుతమే అని చెప్పాలి. విదేశీ మార్కెట్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఎక్కువ కలెక్షన్స్ పొందిన మొదటి నాలుగు సినిమాలు వరసగా బాహుబలి 2, ఆర్ఆర్ఆర్, సలార్, బాహుబలి 1 కావటం విశేషం. ఇప్పుడు ఐదో సినిమాగా 'హనుమాన్' చేరటం ఒక చరిత్ర, అద్భుతం. ఈ సినిమా ఇంకా నడుస్తోంది, ఇంకా ఎక్కువ కలెక్టు చేసే అవకాశాం కూడా వుంది.

## నాని సినిమా డిస్టిబ్ర్యూషన్ హక్కులు పొందిన దిల్ రాజు



నాని నటిస్తున్న 'సరిపోదా శనివారం' షూటింగ్ జరుగుతోంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఇందులో ప్రముఖ తమిళ నటుడు ఎస్ జె సూర్య విలన్ పాత్రలో కనపడతారు. డీవీవీ దానయ్య దీనికి నిర్మాత. శనివారంనాడు ఈ సినిమా గురించి ఒక ముఖ్యమైన వార్త ఈరోజు విడుదల చేశారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు, అతని సోదరుడు శిరీష్ నిర్మాణ సంస్థ అయిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ 'సరిపోదా శనివారం' సినిమా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డిస్టిబ్యూష్రన్ హక్కులు తీసుకున్నట్టుగా సామజిక మాధ్యమం వేదికగా ప్రకటించింది. శనివారం కావటంతో ఈ సినిమా టైటిల్ కూడా అలాగే ఉండటంతో ఈరోజు ఈ ప్రకటన రావటం ఆసక్తికరం. ఇలా సినిమా నిర్మాణంలో ఉండగానే థియేటర్ హక్కులు కొనుక్కోవటం పరిశ్రమలో ఒక చర్చగా నడుస్తోంది. ఈ సినిమా మీద ఇప్పటికే క్రేజ్ ఉన్నప్పటికీ, దిల్ రాజు ఇలా థియేటర్ హక్కులు తీసుకోవటంతో మరింత ఆసక్తికరం పెరిగింది అని అంటున్నారు

# విజయ్ సరసన తృప్తి దిమ్రి



లైగర్ డిజాస్టర్ తర్వాత రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఓ సాలిడ్ సక్సెస్ కోసం ఎంతగానో ప్రయత్నిస్తున్నాడు. గత ఏడాది వచ్చిన 'ఖుషి' ఆ రేంజ్ సక్సెస్ ని అందించలేకపోయింది. ఫ్యామిలీ లవ్ ఎంట్టంల్గ÷నర్ గా రూపొందిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద ఫరవాలేదనిపించింది. కానీ రౌడీ హీరో నుండి ఫ్యాన్స్ మాత్రం బ్లాక్ బస్టర్ ఆశిస్తున్నారు. అందుకే ఈసారి పవర్ఫుల్ పోలీస్ పాత్రతో ప్రేక్షకులు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం రెండు సినిమాలకు కమిట్ అయ్యాడు. అందులో జెర్సీ మూవీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ ఒకటి. ఇందులో విజయ్ దేవరకొండ కానిస్టేబుల్ పాత్రలో కనిపించనున్నాడు. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన శ్రీ లీలను హీరోయిన్గా తీసుకున్నారు. ఎప్పుడో మొదలవ్వాల్సిన ఈ మూవీ షూటింగ్ శ్రీ లీల వల్లే ఆలస్యం అయ్యింది. శ్రీలీలా వరుస సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉండడంతో ఈ ప్రాజెక్టు కోసం డేట్స్ కేటాయించలేకపోయింది. దాంతో ఈ ప్రాజెక్టు సెట్స్ పైకి వెళ్లకుండా వాయిదా పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని, తన ప్లేస్‌లో రష్మిక మందనని తీసుకున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదని మూవీ టీం క్లారిటీ ఇచ్చింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ ప్రాజెక్టు నుంచి నిజంగానే శ్రీలీలా తప్పుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆమె స్థానంలో యానిమల్ మూవీలో సెకండ్ హీరోయిన్ గా నటించిన బాలీవుడ్ బ్యూటీ తృప్తి దిమ్రి తో పాటూ 'సప్త సాగరాలు దాటి' హీరోయిన్ రుక్మిణి వసంత్ లను మూవీ టీం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. యానిమల్ మూవీలో కనిపించింది కాసేపే అయిన తన గ్లామర్ ట్రీట్ తో కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంది తృప్తి దిమ్రి. ఈ సినిమా తర్వాత సోషల్ మీడియాలో నేషనల్ క్రష్ గా మారిన ఈ ముద్దుగుమ్మని ఇప్పుడు హీరోయిన్ గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈమెతో పాటు 'సప్త సాగరాలు దాటి' సినిమాలో తన న్యాచురల్ యాక్టింగ్ తో ఆకట్టుకున్న రుక్మిణి వసంత్ ను కూడా మరో ఆప్షన్ గా పెట్టుకున్నారట. మరి ఈ ఇద్దరిలో విజయ్ దేవరకొండ సరసన ఎవరు నటిస్తారనేది త్వరలోనే తెలియనుంది. కాగా మార్చిలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ పరశురామ్ దర్శకత్వంలో నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' షూటింగ్ చివరి దశలో ఉంది. గీత గోవిందం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనా నెలకొన్నాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

